# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 146 పేజీలు - 08 వెల - 02/- శనివారం 19 ఏప్రిల్ 2025





- ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్
- జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్ పిలుపు



## తెలంగాణలో పెట్టుబడులు

# పెట్టండి

**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు-బడలు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. దేశంలోనే కొత్త రాష్ట్రం.. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది.. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది,' అన్నారు.టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు,

వివరాలు 2లో

## భగవద్గీత,నాట్యశాస్త్రానికి

# అంతర్జాతీయ గుర్తింపు

- యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్ట్
- భారతీయులు గర్వించే విషయమన్న ప్రధాని మోడీ



**అక్షర వేదం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 18:** భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. శ్రీకృష్ణుడి బోధించిన భగవద్గీతతో పాటు భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు

వివరాలు 2లో

## జపాన్ వాటర్ ఫ్రంట్‌ను సందర్శించిన రైజింగ్ ప్రతినిధి బృందం

- మారిన టోక్యో నగర రూపురేఖలను పరిశీలించిన ప్రతినిధి బృందం

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

- మూడు పార్టీలది తెలంగాణను మంచే ఎజెండా
- ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్18:** ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ

వివరాలు 2లో



## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

**ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్**

**అక్షర వేదం/గజ్వేల్,ఏప్రిల్18:** 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని

వివరాలు 2లో

# భూభారతితో సమస్యలకు చెక్

- ధరణితో ఇష్టారీతిన భూ బదలాయింపులు
- పైసా ఖర్చు లేకుండా భూభారతిలో ఫిర్యాదులు
- తహసిల్దార్ పరిధిలో సమస్యలు పరిష్కారం
- ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు
- వెంకటాపూర్‌లో భూభారతి అవగాహన సదస్సులో పొంగులేటి



**అక్షర వేదం/ములుగు,ఏప్రిల్18:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం సామాన్య రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉంటుందని, రైతుల కళ్లలో ఆనందం చూడటమే రాష్ట్ర ప్రభుత్వ లక్షమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన

వివరాలు 2లో

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్18:** అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరం అతలాకుతలమైంది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు చోట్ల చెట్లు కూలిపోయాయి. వివిధ ప్రాంతాలకు

వివరాలు 2లో

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

- ☛ రోహిత్ వేముల చట్టాన్ని రూపొందించండి
- ☛ కర్నాటక సిఎం సిద్ధరామయ్యకు రాహుల్ లేఖ



**అక్షర వేదం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఆత్మహత్య చేసుకున్న సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల పేరు అందరికీ గుర్తుండే ఉంటుంది. గతంలో పలు కారణాలతో హెచ్‌సీయూలో ఆత్మహత్యకు పాల్పడ్డ దళిత విద్యార్థి రోహిత్ వేముల పేరును చాలా కాలం తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. విద్యా వ్యవస్థలో నేటికి బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దళిత విద్యార్థులెవరూ

వివరాలు 2లో

# రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

- ☛ ఊకదంపుడు ఉపన్యాసాలు మానాలి
- ☛ పిసిసి చీఫ్ మహేశ కుమార్ గౌడ్ ఆగ్రహం



**అక్షర వేదం/హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్ నాటకాలాడుతన్నాయని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ తో కలిసి కిషన్ రెడ్డి లాలూచీ నాటకాలాడుతున్నారని మండిపడ్డారు. పొద్దున లేస్తే కులాలు ,మతాలు పంచాయతీ పెట్టేప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి కాదు కిస్మత్ రెడ్డి. కష్టం లేకుండా గెలుస్తున్నారని అన్నారు. మీడియాతో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. పొద్దున లేస్తే కిషన్ రెడ్డి ముస్లిమ్ జపం చేస్తడు. అక్బరుద్దిన్ ఒవైసీ మీదనే కిషన్ రెడ్డి రాజకీయం చేస్తడు. పోయిన జన్మలో ఒవైసీ, కిషన్ రెడ్డి బ్రదర్స్ అయి ఉంటారని అన్నారు. చెప్పుతో ఎవరిని కొడతారు కిషన్ రెడ్డి. నువ్ మగాడివి

వివరాలు 2లో

# భగవద్గీత,నాట్యశాస్త్రానికి అంతర్జాతీయ గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే విధానం రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా అభివర్ణించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అధినేత కెసిఆర్ సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలన్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకులతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు-, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జపాన్ వాటర్ ఫ్రంట్‌ను సందర్శించిన రైజింగ్ ప్రతినిధి బృందం

## - మారిన టోక్యో నగర రూపురేఖలను పరిశీలించిన ప్రతినిధి బృందం



**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 18:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్‌లోని టోక్యో వాటర్ ఫ్రంట్ ను సందర్శించింది. టోక్యో మహానగరం మధ్య నుంచి పారే సుమిదా నది రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేసిన తర్వాత పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. టోక్యో నగరం మధ్యన జల రవాణాకు అనుగుణంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడం, సుమిదా నది పక్క నుంచి పొడవాటి ఫ్లైఓవర్, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు టోక్యో నగర రూపురేఖలను ఎలా మార్చిందీ ఈ ప్రతినిధి బృందం పరిశీలించింది. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం టోక్యో రివర్ ఫ్రంట్‌ను క్షణ్ణంగా పరిశీలించింది.

# హైదరాబాద్‌లో వర్షబీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సహాయకచర్యల్లో తీవ్ర జాప్యం నెలకొనడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ అధికారులను అప్రమత్తం చేశారు. కూలిన చెట్లను వెంటనే తొలగించాలని డీఆర్‌ఎఫ్ సిబ్బందిని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి భారీ వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రోడ్లపై నీరు నిలిస్తే వెంటనే తొలగించాలని పొన్నం సూచించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి కోరారు. బండ్లగూడలో 8 సెం.మీ వర్షపాతం నమోదైంది. బహదూర్‌పురలో 7.8 సెం.మీ , చార్మినార్‌లో 7.6 సెం.మీ, నాంపల్లిలో 6.9 సెం.మీ, అంబర్‌పేటలో 5 సెం.మీ, ఖైరతాబాద్‌లో 4.4 సెం.మీ, కుత్బుల్లాపూర్‌లో 4.3 సెం.మీ ల వర్షపాతం నమోదైనట్లు- వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను,..' అని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ- సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టె-క్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టాలని.. భారత్, జపాన్ కలిసికట్టు-గా ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ-గా హైదరాబాద్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది. ఎలక్ట్రానిక్స్, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్ టైల్స్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాల్లో జపాన్ కంపెనీలకు తెలంగాణలో పెట్టు-బడులకు ఉన్న అనుకూలతలు, అవకాశాలను రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు. రోడ్‌షో తర్వాత తెలంగాణ ప్రతినిధి బృందం మరియు జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి సమావేశమైంది.

# మజ్లీస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ- చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ- చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్య్ర సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు. మాకు గెలుపు ఒక్కటే ముఖ్యం కాదని.. హైదరాబాద్‌ను రక్షించడం కూడా ప్రధాన లక్ష్యమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మజ్లిస్ పార్టీ మతోన్మాదం, గూండాయిజాన్ని ఎదుర్కొంటూ బీజేపీ ధర్మయుద్ధం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైటెక్ సిటీ-లో రంగులు వేసి అభివృద్ధి అంటూ ప్రచారం చేశారు. కానీ అభివృద్ధి పేరు చెప్పి ఎక్కడైతే రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువ ఉందో అక్కడే పనులు జరిగాయని ఆరోపించారు. ఇరు-కై-న రోడ్లు సైతం నిర్మించారన్నారు. జీహెచ్‌ఎంసీ స్థితి దారుణంగా మారిందని.. వీధిలైట్లు- కొనడానికి డబ్బుల్లేని స్థితికి దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరు అసమర్థంగా ఉందని.. పౌర సేవల మెరుగుదలకు నిధులు సైతం పెరగడం లేదన్నారు. మజ్లిస్ పార్టీ నుంచి నగరాన్ని రక్షించాలంటే.. చైతన్యంతో ఓటు-వేయాలని ప్రజలకు ఆయన సూచించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వచ్చినపుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు విదేశీ పెట్టు-బడుల గురించి చెబుతున్నారు..కానీ అవి ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక, పన్నుల సంస్కరణలు ఉగ్రవాదం, మతోన్మాదాన్ని అరికట్టడంతోపాటు- సమర్థవంతమైన విదేశాంగ విధానం.. ఇలా అన్నింటిలో ప్రగతి కనిపిస్తోందని చెప్పారు. గతంలో విద్యుత్ కోసం రైతులు మోటార్ల దగ్గర నిద్రించాల్సి వచ్చేదని..మోదీ పాలనలో విద్యుత్ కోతల్లేని దేశంగా మారిందన్నారు. సనత్ నగర్,మల్కాజ్‌గిరి,దిల్‌సుఖ్‌నగర్, గౌలిపుర,చార్మినార్,నాంపల్లి, సోమాజిగూడ, ఖైరతాబాద్,కూకట్ పల్లి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గౌతం రావు గారిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఐకమత్యంగా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మజ్లిస్ పార్టీ ఇప్పుడేం ఓల్డ్ సిటీ-కి మాత్రమే పరిమితం కాలేదని, తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తూ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు.

# భూభారతితో సమస్యలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన భూ భారతి రెవన్యూ సదస్సుకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ, సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ బుద్ద ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.భూ భారతి రెవెన్యూ సదస్సును ప్రారంభించిన అనంతరం మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నముక రైతు అని, రైతు లేనిదే రాజ్యం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైధరణి పోర్టల్ తీసుకువచ్చి గులాబీ నాయకులు ఇష్టా రీతిని వారి పేర్లపై వందల ఎకరాలు పట్టాలు చేయించుకుని, చట్టాన్ని చుట్టంగా మలుచుకుని రైతు బంధు పొందారు తప్పా సామన్య పేదరైతుకు న్యాయం జరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి సామాన్య రైతుకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా భూ భారతి చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చిన మేరకు భూ భారతి చట్టం తీసుకువచ్చామని అన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని ఎంచుకున్నట్లు- తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సాదా బైనామాద్వారా రైతులు పెట్టుకున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా 9 లక్షల 24 వేలు ఆన్‌లైన్ లో ఉన్నాయని, అన్నింటికీ భూ భారతిలో అవకాశం కల్పించి రైతులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తామన్నారు. పేదల ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా భూ భారతి చట్టం రూపొందించి, చట్టం చేసిన 90 రోజుల్లోనే విధి, విధానాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భూ భారతి పోర్టల్‌లో రైతు సమస్యలపై దరఖాస్తు చేస్తే ముందుగా తహశీల్దార్ పరిధిలో ఉంటుందని, తహశీల్దార్ చేయకపోతే ఆర్డిఓ, అదనపు కలెక్టర్ సరిచేయాలని, కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కారం చూపాలని అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒక సిసిఎల్‌ఏ, ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనున్నట్లు- అందులో సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా ఉంటుందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే హైదరాబాద్‌లోని రెవెన్యూ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అధికారులు నిబద్ధతలో పనిచేయాలని, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు- చేసి స్వయంగా కలెక్టర్లు వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. గత బిఆర్ఎస్ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు చెప్పిన మాట వినలేదని విఆర్వో, విఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి, 23 వేల మంది ఉద్యోగులను రోడ్డు పాలు చేసారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఒక అధికారి ఉండాలనే ఉద్దేశంతో తిరిగి గ్రామపాలనాధికారుల వ్యవస్థ తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల సమస్యలు పరిష్కంచేందుకు కృషి చేస్తారన్నారు. ధరణి చట్టం చేసిన తర్వాత రెవెన్యూ సదస్సులు ఎందుకు పెట్టలేదని మంత్రి పొంగులేటి ప్రశ్నించారు. సదస్సులు పెడితే ధరణి బాధితులు మీ వీపులు పగలకొట్టేవారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి పొంగులేటి వ్యాఖ్యానించారు. నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సాగు చేసుకుంటున్న రైతుల పేర్లకు బదులు, పింక్ షర్ట్ వేసుకున్న వాళ్లకు పట్టా పాసు పుస్తకాలు ఇచ్చింది గత కేసీఆర్ సర్కార్ అని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలకు అక్కడున్న రైతులు హర్షం వ్యక్తం చేశారు. ధరణి పార్ట్ బీలో 18 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని, పేదల ఆరున్నర లక్షల ఎకరాల భూమి అందులోనే ఉందని చెప్పారు. ఆ పేదల భూ సమస్యకు భూభారతి పరిష్కారం చూపుతుందని ఆయన హామీ ఇచ్చారు. భూముల మ్యాప్‌లు ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని, భూముల కొలతలకు, 6 వేల మంది సర్వేయర్లను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. భూభారతి చట్టానికి విధివిధానాలు ఖరారు చేశామని, ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజల అభిప్రాయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని కళ్లముందుంచుకుని పనిచేస్తుందని స్పష్టం చేశారు. పేదలకు నిత్యం తోడుగా నిలబడే సంకల్పంతోనే ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని ఆమె తెలిపారు. పేదింటి బిడ్డలకు సన్నబియ్యం అందిస్తే.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు అసహనంతో రెచ్చిపోతున్నారని ఆమె మండిపడ్డారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చూసి వారు ఓర్చలేకపోతున్నారని మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అన్యాయం చేసిందని, ముఖ్యంగా భూ వ్యవహారాల్లో పేదలపై వివక్ష చూపిందని ఆమె ఆరోపించారు. భూములపై జరిగే అక్రమాలను అరికట్టేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని, గతంలో 'ధరణి' పేరిట ప్రజలను మోసం చేశారని ఆమె వ్యాఖ్యానించారు. మేము తెచ్చిన కొత్త చట్టం ద్వారా భూములు అర్హులైన వారికే చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇది ఒక మంచి లక్ష్యంతో రూపొందించిన చట్టం అని సీతక్క వివరించారు. ఇల్లు లేని వారికి గృహ నిర్మాణం కల్పించాలన్నదే ప్రభుత్వం ముందున్న ముఖ్యమైన లక్ష్యమని, ప్రతి పేద కుటు-ంబం కుండపోత వర్షాల్లోనూ సురక్షితంగా ఉండేలా ఒక గుడిసె అయినా ఉండాలని అనుకుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు. గత ప్రభుత్వంలో వీఆర్వోలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, చివరికి వారినే నిందించారని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు కొత్త చట్టం అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.రెవెన్యూ అధికారులు, రైతులకు భూ భారతి అమలు తీరు, విడి విధానాలపై అవగాహన కల్పించారు.

# దళిత విద్యార్థులు వివక్షను ఎదుర్కోరాదు

(మొదటి పేజీ తరువాయి)

అటువంటి వివక్షను ఎదుర్కోకుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించాలని.. రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సూచించారు. ఈ మేరకు కర్ణాటక సీఎంకు రాహుల్ గాంధీ లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఇకనైనా ఈ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు. వేముల రోహిత్ 2016లో ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాలే కారణమనే ఆందోళనలు సాగాయి. దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీలు స్పందించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి వెళ్లారు. పోలీసులు దర్యాప్తు చేసి 2023 నవంబరులో తుది నివేదిక రూపొందించారు.గతేడాది మార్చి 21న దర్యాప్తు అధికారి ఆ నివేదికను న్యాయస్థానానికి సమర్పించారు. అతని ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని హైకోర్టుకు పోలీసులు తెలియజేశారు. అలాగే అతను ఎస్సీ అనేందుకు ఎటువంటి ఆధారాలు కూడా లేవని, బీసీ వడ్డెర కులానికి చెందినవాడని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు పలు పిటిషన్లలో విచారణను ముగించింది. అనంతరం అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఈ కేసుపై పునఃదర్యాప్తు కొనసాగించాలని ఆదేశించింది. పోలీసులు విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో రాహుల్ కర్నాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వీ, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని.. ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు.

# రాష్ట్రానికి ఏం చేశారో కిషన్ రెడ్డి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అయితే 10 ఏండ్లలో నీ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చకు రా అంటూ సవాల్ చేశారు. దిగజా రుడు భాష రాజకీయాల్లో మంచిది కాదు. 8 మంది ఎంపీలు ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండీ రాష్ట్రానికి ఏం తెచ్చారని నిలదీసారు.. కిషన్ రెడ్డికి మతం తప్ప అభివృద్ధిపై దృష్టి లేదు. రాష్ట్ర అభివృద్ధిపై కిషన్ రెడ్డి, సంజయ్ ..ఎంపీలతో ఏనాడైనా మాట్లాడారా.పనికిరాని వాళ్లు ఏఐ పోస్టులు పెడితే కిషన్ రెడ్డి వాటిని కాపీ కొడతాడు. బండి సంజయ్ ఎపుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదు. సన్నబియ్యం కేంద్రానివి అంటడు. మరి బీజేపీపాలిత రాష్ట్రాల్లో ఎందుకివ్వట్లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా..ఉత్తిదే

## • యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు

**అక్షర వేదం/హైదరాబాద్, ఏప్రిల్ 18:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో అత్యాచార యత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు. అనేక కోణాల్లో వీడియోలను అధ్యయనం చేసిన అనంతరం, యువతి కథనాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయి. ఎటు-వంటి ఆధారాలు ఆమె చెప్పిన కథనాలను సమర్థించలేదని పోలీసులు తేల్చారు. విచారణలో చివరికి యువతి అసలు విషయం వెల్లడించింది. రీల్స్ చేస్తూ ట్రైన్ నుంచి జారిపడిన విషయాన్ని దాచిపెట్టి, అత్యాచారం జరిగినట్టు అబద్ధం చెప్పినట్టు- ఒప్పుకుంది. పోలీసులు లీగల్ ఒపీనియన్ తీసుకుని, ఎటు-వంటి అత్యాచారం జరగలేదని నిర్ధారించి కేసును మూసివేశారు.

# బీసీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం





**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 18:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం రోజున బీసీ సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కి పూలమాలలు వేసి, అనంతరం గ్రామానికి చెందిన సామాజిక సేవకులు, ఆధ్యాత్మికవేత్త అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ ను బిసి రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొట్టమొదట మా గ్రామంలోనే బీసీ సంఘం ఏర్పాటు చేసుకున్నామని, అన్ని కుల సంఘాలు ఐక్యమత్యంగా కలిసి మెలిసి ఉంటున్నామని, మన గ్రామానికి చెందిన వ్యక్తికి జిల్లా కన్వీనర్ అయినందుకు గర్వంగా ఉందని వారన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు రొట్టె శ్రీధర్, బీసీ కార్యవర్గ సభ్యులు సామల్ల వేణు, నల్ల గంగారెడ్డి, బయ్యని అంజయ్య, పోతవేణి రాజేందర్ గౌడ్, సామల్ల నవీన్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, కనపర్తి శ్రీనివాస్, నాయని శ్రీనివాస్ గౌడ్, కొక్కెర చంద్రశేఖర్ యాదవ్, సామల్ల మహేష్, దీకొండ శేఖర్, భోగ రాజేశం, మల్యాల చంద్రయ్య, పెండం శంకర్, మేర నారాయణ, జవ్వాజి నర్సగౌడ్, లింబాద్రిగౌడ్ పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాం ఏర్పాటు



**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 18:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ రాయికల్ పరిధిలోని రామాజిపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి డైరెక్టర్లు బోడ భూమారాజం, గుండ నరేష్ రామాజిపేట్ మాజీ సర్పంచ్ బెజ్జంకి రమాదేవి మోహన్ మాజీ ఉప సర్పంచ్ జకీలేటి హరీష్ రావు మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్,మూటపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి కొత్తపేట గ్రామ మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం ,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ కాటుపెల్లి రాజశేఖర్ వడ్డెర కాలనీ మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల నర్సయ్య మరియు ఇంచార్జ్ సీఈఓ కటుకం జగదీశ్ సెంటర్ ఇంచార్జి గుగ్గిల్ల సురేష్,పల్లికొండ మహేష్ మరియు సంఘ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# బోడుప్పల్‌లో రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ అవిష్కరణ



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్,ఏప్రిల్ 18:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతులమీదుగా ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ ఎల్కతుర్తి క్రాస్ రోడ్‌లో జరగబోయే రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ అవిష్కరణ బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తాలో జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మీసాల క్రిష్ణ,పార్టీ సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్, కె.రామచంద్ర రెడ్డి,శ్రీధర్ గౌడ్,చంటి శ్రీనివాస్ ,రాజిరెడ్డి,దుర్గపు క్రిష్ణ గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ కార్యదర్శులు ,యువజన విభాగం నాయకులు సామల మనోహర్ ,వినయ్,సంతోష్ ,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం

- పీర్జాదిగూడలో "చలో వరంగల్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ
- పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి,ఏప్రిల్ 18:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ 25రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. ఈ నెల 27న వరంగల్ లో జరగనున్న వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్ను మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..16 నెలల నుంచి కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది.. కాంగ్రెస్ వచ్చింది నీళ్లు బంద్ అయినాయి...కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది..కాంగ్రెస్ వచ్చింది రియల్ ఎస్టేట్ మొత్తం కుప్పకూలిపోయిందదాంటూ ఏద్దేవా చేశారు. కేసిఆర్ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని ప్రజలు కాంగ్రెస్, మాయమాటలను నమ్మి మోసపోయామని ఇప్పుడు మళ్ళీ కెసిఆర్, కేటీఆరే కావాలంటున్నారని, ఈనెల 27న వరంగల్ బీఆర్ఎస్ పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుల లేతాకుల రఘుపతి రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,ప్రభు,ఆంజనేయులు,బాలరాజు, వెంకట్,యాసారం మహేష్,జోగిరెడ్డి,శంకర్, రాజశేఖర్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

- స్పౌజ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వివేక్
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి స్పౌజ్ ఫోరం సన్మానం



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షర వేదం) :** దశల వారీగా ఖాళీల మేరకు స్పౌజ్ బదిలీలు చేపడుతున్నందుకు ప్రభుత్వానికి స్పౌజ్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వివేక్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి సన్మానించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ జీవో 317 ద్వారా 2022లో వేరువేరు జిల్లాలకు బదిలీ అయ్యారు. గడిచిన మూడేళ్లుగా భర్త ఒక జిల్లాలో భార్య ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. జీవో 245 ద్వారా విడిపోయిన ఈ కుటుంబాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కలిపిందన్నారు. విడిపోయిన కుటుంబాలను కలిపినందుకు బదిలీల పొందిన కుటుంబాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విడిపోయిన దంపతులను ఒకే జిల్లాకు బదిలీ చేస్తామని రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉపాధ్యాయ దంపతులను కలిపారన్నారు. మొదటి దశలో 834 రెండవ దశలో 166 మంది ఈ బదిలీల ద్వారా లబ్ధి పొందారని, బదిలీ పొందిన ఉపాధ్యాయ కుటుంబాలలో మూడేళ్లుగా కరువైన ఆనందం ఒక్కసారిగా వెల్లు విరిసిందన్నారు. మిగిలిపోయిన వారు కేవలం 250 మంది(సెంట్రల్, ఇంటర్ డిస్ట్రిక్ట్, హైదరాబాద్ స్పౌజ్, ఉమ్మడి జిల్లాల లోని పండిట్, ఎస్ఏ, వ్యాయామ ఉపాధ్యాయులు ఆంధ్రకు వెళ్లే స్పౌజ్ వారు 40 మంది ఉన్నారని, వారికి కూడా ప్రభుత్వం సహృదయంతో న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి గడ్డం కృష్ణ, ఉపాధ్యక్షురాలు త్రివేణి గౌడ్, సహ కార్యదర్శి ఎన్.వి.చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# నైపుణ్య కేంద్రాలు కల్పించే శిక్షణను యువత వినియోగించుకోవాలి

- యువత సేవాభావం అలవర్చుకోవాలి
- ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**అక్షర వేదం/రాయికల్ ఏప్రిల్ 18:** రాయికల్ పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు.. ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో... జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, హెూమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్ కోర్సుల్లో ఉచిత ఉపాధి శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ, యువకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిక్షణ పొందుతున్న కోర్సుల్లో వృత్తి నైపుణ్యాలు నేర్చుకుంటూ యువత సేవా భావాన్ని అలవర్చుకుంటే ప్రగతి పతంలో దూసుకెళ్లి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబడతారని అన్నారు. శిక్షణ కేంద్రంలో నీటి సమస్యను గురించి సిబ్బంది తెలపగా వెంటనే బోరు వెల్ ను మంజూరు చేశారు. ప్రధాన ద్వారం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, నాయకులు కోల శ్రీనివాస్, డాక్టర్ మహేందర్ బాబు, మాజీ సర్పంచ్ డాక్టర్ రాజారెడ్డి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి,వనిత,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





# మేడిపల్లిలో ఐడియల్ కిచెన్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,ఏప్రిల్ 18:** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి హనుమాన్ టెంపుల్ సమీపంలో చంద్రకాంత్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన "ఐడియల్ కిచెన్" ప్రారంభోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,పిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్, బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్, ఐడియల్ కిచెన్ వ్యవస్థాపకులు శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,హాజరై రిబ్బన్ కట్ చేసి కిచెన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఐడియల్ కిచెన్ యజమాని చంద్రకాంత్, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా ప్రారంభమైన ఈ కిచెన్ విజయవంతంగా, అభివృద్ధి చెందుతూ కొనసాగాలని, ఇలాంటి మరిన్ని కిచెన్స్ ఏర్పాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్,మాజీ కో–ఆప్షన్ సభ్యులు జగదీశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి,కుర్ర శ్రీకాంత్, బుచ్చి యాదవ్, గడ్డం రాంరెడ్డి,యాసారం మహేష్, శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మధుకర్ మరియు రాజారాజు, కొల్తూరి సాయి,మద్ది కిషోర్,సక్రు నాయక్, స్థానిక కాలనీ వాసులు, ఐడియల్ కిచెన్ సిబ్బంది,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్‌గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్

- నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్



**అక్షర వేదం /మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్, హబ్సిగూడ, ఏప్రిల్ 18:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లెంట్స్ అథారిటీ మెంబర్గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ నియామకం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నియామకంపై బీసీ ఉద్యమ నాయకులు ఉప్పల్ నియోజకవర్గం తీన్మార్ మల్లన్న టీంమెంబర్ బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సమాచార ప్రధాన కమిషనర్గా బాధ్యతలు నిర్వర్తించిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ తనదైన ప్రత్యేక ముద్ర వేశారన్నారు. ప్రజలకు సమాచార హక్కు అమలులో విశిష్ట సేవలందించిన ఆయన, ఇప్పుడు పోలీస్ కంప్లెంట్స్ అథారిటీ మెంబర్గా కూడా ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నియామకంతో సంస్థ మరింత పటిష్టత సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రపంచ వారసత్వ దినోత్సవం-25 సందర్భంగా

# 'హైదరాబాద్ హెరిటేజ్ వాక్'

- నిర్వహించిన డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఛైర్మన్ మనికొండ వేదకుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 18 (అక్షర వేదం) :** వారసత్వ సంరక్షణ అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది మన సమాజపు కలసికట్టు బాధ్యతగా భావించాలని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఛైర్మన్ మనికొండ వేదకుమార్ సూచించారు. ప్రపంచ వారసత్వ దినోత్సవం(ఇంటర్నేషనల్ డే ఫర్ మోనుమెంట్స్ అండ్ సైట్స్) సందర్భంగా శుక్రవారం డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ఆధ్వర్యంలో పురావస్తు శాఖ(ఏఎస్ఐ) హైదరాబాద్ సర్కిల్, తెలంగాణ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ(టీఎస్ టీడీసీ), జేబీఆర్ ఏసీ, ఫోరమ్ ఫర్ ఏ బెటర్ హైదరాబాద్, ఇతర పౌర సంఘాల భాగస్వామ్యంతో హెరిటేజ్ వాక్ వేదకుమార్ అధ్యక్షతన చార్మినార్ వద్ద ప్రారంభించారు. ప్రొఫెసర్ జి.ఎస్.వి.సూర్యనారాయణ మూర్తి, సౌత్ జోన్ రిప్రెసెంటేటివ్, ఐకామోస్ ఇండియా, డా.జి.జయశ్రీ, ప్రాచీన భారత చరిత్ర, పురావస్తు శాఖ, ఉస్మానియా యూనివర్సిటీ, కోటయ్య వింజమూరి, డిప్యూటీ సూపరింటెండెంట్ కెమిస్ట్, ఏఎస్ఐ డా.ఈ.సాయికృష్ణ, అసిస్టెంట్ ఆర్కియాలజిస్ట్, ఏఎస్ఐ, జె.రాజేశ్వరి, కన్సర్వేషనిస్ట్, ఏఎస్ఐ, సాయి రామ్, సుధాకర్, కార్యనిర్వాహకులు, తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎస్.ప్రభాకర్, డీటీఓ, పర్యాటక శాఖ, డి.శ్రీనివాస్, హెరిటేజ్ వాక్ ఇన్‌చార్జ్, డి.శ్యాం సుందర్ రావు, స్థపతి, డా.ద్యావనపల్లి సత్యనారాయణ, క్యురేటర్, తెలంగాణ గిరిజన మ్యూజియం, పి.వీరమల్లు, అధ్యక్షుడు, బౌద్ధ తత్వ ఫౌండేషన్, సిటీ కాలేజ్, జేబిఏఆర్ సీ, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్, ఎస్ఆర్డీపి, వాసవి స్కూల్, వైష్ణవి ఆర్కిటెక్చర్ కాలేజ్ విద్యార్థులు, పౌర సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# కల్వల రాజేషమును పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్



**అక్షర వేదం ప్రతినిధి/కమాన్ పూర్:** మండల కేంద్రానికి చెందిన కలవల రాజేశం ఇటీవల అనారోగ్యానికి గురై కరీంనగర్ హాస్పిటల్కు వెళ్ళినారు తనను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ పరామర్శించారు తన ఆరోగ్యం పరిస్థితి నీ కుమారుడు కలవల శ్రీరామ్ ను అడిగి తెలుసుకున్నారు త్వరగానే కోరుకుంటున్నాని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాడు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్యాల మల్లేష్, మాదాసు విజయ్, సంపత్ కుమార్ ఉన్నారు.

# పడమటి కేశవాపూర్ గ్రామంలో మల్లన్న గుడి నిర్మాణానికి 50 వేల విరాళం అందజేత

- పేదలను ఆదుకోవడంలో తన వంతుగా ముందుంటా
- గ్రామంలో యాదవ సంఘం సభ్యులు ఐక్యంగా ఉండాలి
- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట ఏప్రిల్ 18(అక్షరవేదం):** మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న గుడికి 50 వేల రూపాయల విరాళాన్ని శుక్రవారం సామాజిక వేత్త కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామంలో పేదలను ఆదుకోవడంలో తన వంతుగా ముందుంటానని అన్నారు. అదేవిధంగా మల్లన్న గుడి నిర్మాణానికి తనవంతుగా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు అయన తెలిపారు. సంఘ సభ్యులు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా అందుబాటులో ఉంటూ తన వంతుగా సహాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల సోములు యాదవ్,చల్ల సంతోష్ రెడ్డి.నిమ్మ కరుణాకర్ రెడ్డి,శేరి నర్సయ్య .నరసింహ యాదవ్. ఎర్రోళ్ల శివ యాదవ్.తుప్పుడు రాములు యాదవ్. తుప్పుడు బాలయ్య యాదవ్. సింగరి రాజయ్య యాదవ్. ముదొల్ల బాలమల్లు యాదవ్. రాజు యాదవ్. యాదవ సంఘం నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

# పట్టుబడ్డ అంతర్ రాష్ట్ర ఏటీఎం దొంగలు





**అక్షర వేదం/పెద్దపల్లి:** సులభంగా డబ్బులు సంపాదించాలని ఆరుగురు సభ్యులతో ఒక టీం గా ఏర్పడి రాజస్థాన్ నుండి మధ్యప్రదేశ్ మహారాష్ట్ర రాష్ట్రాలలో తిరుగుతూ పెట్రో కంపెనీకి చెందిన ఏటీఎం లను గుర్తించి వాటి ద్వారా దొంగతనాలు చేస్తు , తెలంగాణ కి చేరుకొని ఏటీఎం దొంగతనం చేసిన రాజస్థాన్ కి చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగినది. ఏప్రిల్ 15 న ఉదయం 5.28 గంటలకు పెద్దపల్లి కునారం క్రాస్ రోడ్ వద్ద గల ఎస్బిఐ బ్రాంచ్ ఏటీఎం నందు గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం మిషన్ ను తెరిచారనీ, ముంబాయి లో గల సెక్యూరిటీ విభాగం సంబంధిత బ్యాంక్ కు సమాచారం ఇవ్వగా ఎస్బిఐ ఏటీఎం చానెల్ ఎగ్జుక్యూటివ్/పిర్యాది అయిన నలుమంచు రజినీకాంత్ ఆర్/ఓ రంగంపల్లి, పెద్దపల్లి, తోటి సిబ్బంది వారు ఉదయం 6.30 గంటలకు అట్టి ఏటీఎం వద్దకు చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండి ఏటీఎం క్యాబిన్ నుండి బయటకు పారిపోయినారని. సీసీ కెమెరాల ద్వారా గుర్తించగా అట్టి ఇద్దరు వ్యక్తులు ఏటీఎం మిషన్ ఫ్రంట్ డోర్ ను ఓపెన్ చేసి యధావిధిగా మళ్లీ క్లోజ్ చేసినారని మిషన్ నందు డబ్బులు పోలేదని దరఖాస్తు ఇవ్వగా ఇట్టి దరఖాస్తుపై ఎస్సై, లక్ష్మణ్ రావు కేసు నమోదు చేయనైనది. ఆ తర్వాత కేసు దర్యాప్తులో భాగంగా అట్టి ఏటీఎం నందు పుట్ట శివ కుమార్ ఎస్ /ఓ కనుకయ్య, 30 సం" రాజాపూర్, ప్రస్తుత నివాసం: శాంతినగర్, పెద్దపల్లి అనునతను 500 రూపాయలు విత్ డ్రా చేయగా డబ్బులు రాలేదని. కానీ అతని బ్యాంక్ అకౌంట్ నుండి డబ్బులు కట్ అయినవని తెలిసింది దానితో అట్టి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తుల ఏటీఎం ఫ్రంట్ డోర్ ను ఓపెన్ చేసి డబ్బులు బయటకు రాకుండ చేసి అట్టి డబ్బులను వారు దొంగలించినట్లు గుర్తించడం జరిగింది. నిందితుల వివరములు:1. సిద్ధిక్ ఖాన్, తండ్రి పేరు: జబ్రూ ఖాన్(34) రాజస్థాన్ రాష్ట్రం2. ఆరిఫ్ ఖాన్, తండ్రి పేరు: జబ్రూ ఖాన్, రాజస్థాన్ రాష్ట్రం అనుమానితుల నుండి ఒక %u% ఆకారపు కీ, ఐదు ప్లాస్టర్స్, నాలుగు చిన్న రేకు ముక్కలు,ఒక కట్టర్, రెండు సెల్ ఫోన్లు,ఒక 500 /- రూపాయల రికవరి చేశారు.

# ఐకేపీ సెంటర్ ప్రారంభోత్సవం

- నెట్టెంపాడ్,నాగర్ దొడ్డి గ్రామంలో,ఐకేపీ సెంటర్ ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ ఆలయ కమిటీ చెర్మన్ కే.వెంకట్రామి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పటేల్ భీంరెడ్డి

**అక్షర వేదం/గద్వాల/ధరూర్:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడ్, నాగర్ దొడ్డి గ్రామం నందు ఐకేపీ సెంటర్ ను ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ,ఆలయ కమిటీ ఛైర్మెన్ కే.వెంకట్రామి రెడ్డి,మరియు పార్టీ సీనియర్ నాయకులు పటేల్ భీంరెడ్డి,మరియు మహిళా సంఘం సభ్యులు మరియు ఐకేపీ సభ్యులు మరియు పార్టీ పెద్దలు కార్యకర్తలు తదితరులు పాల్గొని ప్రతి సంవత్సరం లాగా నెట్టెంపాడ్ మరియు నాగర్ దొడ్డి గ్రామ ప్రజలు వరి ధాన్యం బాగా అరబెట్టి సుబ్రాంగా చేసి ధాన్యం ఐకేపీ సెంటర్ కు తీసుకొని రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు,ఫాతిమా,బషీర్,ఉప సర్పంచ్ మహేశ్వరీ,ఎంపీటీ, మరియు వార్డు మెంబెర్స్,గ్రామ పెద్దలు గ్రామ యువత,రెండు గ్రామలా రైతులు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతి కాంగ్రెస్ సర్కార్

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



**అక్షర వేదం/కరీంనగర్:** రైతుల సంక్షేమానికి కట్టుబడటమే కాకుండా వారికి మరింత మేలు చేయాలన్న కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రేణిగుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, నల్లగొండ, మక్తపల్లి,బాలయ్యపల్లి,పర్లపల్లి, మొగిలిపాలెం, నర్సింగాపూర్, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల, గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా రెండు లక్షల వరకు గల రైతుల రుణాలను మాఫీ చేసిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కు దక్కిందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,300 చెల్లించి కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. రైతులకు ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని, దొడ్డు వడ్లకు రూపాయలు 2320 ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. రైతులు పండించిన ధాన్యాన్ని వ్యాపారులకు కాకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి,శ్రీగిరి రంగారావు,బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు, గోగూరి నర్సింహారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రెడ్డిగాని రాజు, నోముల అనిల్,ఎలుక రాజు, గోదారి తిరుపతి, పొన్నాల చిరంజీవి, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్, చిట్టి బాబు, కె.సంపత్, జొన్నవగడ్డ లింగయ్య, చిరుతల శ్రీధర్, గట్టు మల్లేశం, దుబ్బాల నర్సయ్య, తూముల శ్రీనివాస్, ఎస్,తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పోతుగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాగుంట గ్రామానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు రాక

- ఏప్రిల్ 27వ తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ



**అక్షర వేదం/గద్వాల/కేటిదొడ్డి:** డా.బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రాలను ఎం.ఆర్.పి.ఎస్.నాయకులు,గ్రామ ప్రజలు సమక్షంలో విడుదల చేయడం జరిగింది.పోగుల రాజేష్ మాదిగ.ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, జోగులాంబ గద్వాల జిల్లా.కేటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్.బిఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 27వ తేదీన ఆదివారం పాగుంట గ్రామానికి విచ్చేస్తున్నట్లు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ తెలిపారు.కావున జిల్లాలోని ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల నాయకులు మందకృష్ణ మాదిగ అభిమానులు అట్టి కార్యక్రమంలో పాల్గొని భారీ ఎత్తున విజయవంతం చేయాలని కోరుతున్నాం.సమావేశంలో ఎం.ఈ. ఎఫ్.నాయకులు డ్యామ్ వెంకటన్న, ఎం.ఆర్.పి.ఎస్.జిల్లా నాయకులు అడ్డాకుల మోషన్న,కన్నా,జిల్లా కో - కన్వీనర్ బండారి డేవిడ్,కే టి దొడ్డి మండల ఇంచార్జి గువ్వలదిన్నె, జంబయ్య,సీనియర్ నాయకులు కర్ణప్ప,రంగస్వామి,పాగుంట అధ్యక్షులు డి.ఆంజనేయులు. నరసింహులు,వెంకటప్ప,గోపాల్, గోవిందు,గిరెప, రాజు, నారాయణ,దాదాపీర్, రంగప్ప,తదితరులు పాల్గొన్నారు.

# ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ..

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు



**అక్షర వేదం/రామగిరి:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం ముందు అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు ప్లినరి పొస్టర్ ఆవిష్కరణ నాయకులు మాట్లాడుతూ తేదీ 21-ఏప్రి ల్ సోమవారం న సికింద్రాబాద్ సీతాఫల్మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ సమావేశము నిర్వహించనున్నారు ఈ సమావేశము ఉదయము 10:00 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించబడును ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా లోని తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్దఎత్తున తరలివచ్చి ప్లీనరీ సమావేశాన్ని విజయ మంతాం చేయగలరు ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను ప్రజా ప్రభుత్వము వెంటనే అమలు పరచాలని కోరుచున్నాము ఉద్యమకారులకు 250 గజాల స్థలము , 25 వేల రూపాయల పెన్షన్ ,సంక్షేమ బోర్డు ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వగలరని ప్రభుత్వాన్ని కోరడంకోసం ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి కధార కళాధర్ రెడ్డి ఉత్తర తెలంగాణ పార్లమెంట్ కన్వీనర్ బత్తుల శంకర్ ,తొగరి స్వామి కొవ్వూరి బానేష్ సముద్రాల తిరుపతి ఆరెంల ప్రకాశ్ విష్ణ భక్తుల సారయ్య సిద్ధం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రముఖ పాత్రికేయుడు జన్మదిన వేడుక



**అక్షర వేదం/మంథని:** మంథని ప్రాంతంలో సీనియర్ జర్నలిస్టుగా సేవల ందిస్తున్న పిఎస్ అశోకన్ జన్మదిన వేడుక మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరు శ్రీనివాస్, కోశాధికారి గడిపల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ అశోకన్ గత మూడు దశాబ్దాలుగా విద్యా సంస్థను ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దారన్నారు. అలాగే పాత్రికేయ రంగంలో ప్రజలకు ఉపయోగకరమైన కథనాలు రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, వారు కొనియాడారు. ఈ సందర్భంగా సభ్యులు అశోకన్ కు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. సీనియర్ పాత్రికేయులుగా ఆయన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. చేరాల రవీందర్, మంథని లక్ష్మణ్, నాంపల్లి శ్రీనివాస్, తాటి వాసు గౌడ్, ఏగోలపు సంతోష్ గౌడ్, మాదేశి శ్రావణ్ కుమార్, ఆర్ల సదానందం, ఆకుల వేణు పటేల్, మహా వాది సతీష్ కుమార్, రామడుగు సాయి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మట్టి రవాణాను అడ్డుకున్న శంకరంపల్లి గ్రామస్తులు



**అక్షర వేదం/కాటారం :** శంకరాంపల్లి సమీపంలోని పంట భూముల నుంచి పరిమితికి మించి అక్రమంగా మట్టిని టిప్పర్లలో తరలిస్తుండగా గ్రామస్తులు శుక్రవారం అడ్డుకున్నారు. దీంతో సమీపంలోని పొలాలకు నీళ్లందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి విస్తరణ పనుల కోసం కాంట్రాక్టర్లు అక్రమంగా మట్టిని తరలిస్తున్నా పట్టించుకోకపోతున్న అధికారులు అని ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తవ్వకాలతో ఏర్పడిన గుంతలతో వానాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశం గ్రామంలో సీసీ రోడ్లు దెబ్బతింటున్నాయని ఆరోపిస్తున్నారు. అధికారులు మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కార్యక్రమంలో రైతులు మహేష్, శ్రీకాంత్, చంద్రయ్య, రాజబాపు, సంతోష్, వెంకటస్వామి, సమ్మయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

**అక్షర వేదం/జైపూర్:** గంజాయి కేసులో ముగ్గురిని అరెస్టు చేసినట్లు జైపూర్ పోలీసులు తెలిపారు. శుక్రవారం ఏసీపి కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఏసిపి వెంకటేశ్వర్లు కేసు వివరాలు వెల్లడించారు. వేలాలకు చెందిన సాయి కార్తీక్, ప్యాగ శేఖర్,కిష్టాపూర్ కు చెందిన సుందిళ్ల సంపత్ అనే ముగ్గురు వ్యక్తులు వారి మోటర్ సైకిళ్లపై ఆసిఫాబాద్ ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుక్కుని, కొంతమేర గంజాయిని తాగి, మిగతాది చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి, చుట్టుప్రక్కల ప్రాంతల వారికి, వేలాల ఇసుక క్వారీ వద్ద విక్రయిస్తున్నట్లు వివరాలు వెల్లడించారు. వారిని అదుపులోకి తీసుకొని, వారి నుండి 290 గ్రాముల గంజాయిని ,రెండు మోటార్ సైకిళ్ళు రెండు సెల్ ఫోన్లు స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సై శ్రీధర్ రెండవ ఎస్ఐ రామలక్ష్మి తో కలిసి కేసు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ వేణు చందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గత 20 రోజుల్లో 6 గురు మరణం

- గ్రామ ప్రజలకు అంతుచ్చికని మృత్యువాతం,ప్రజలందరికి భయందోళన



**అక్షర వేదం/గద్వాల/మల్దకల్:** గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని నేతివానీపల్లె గ్రామంలో మరణ మృదంగం మోగుతుంది.అసలు గ్రామానికి ఏమయింది,గ్రామంలో ఎక్కడ చూసిన చావు కేకలు, వినిపిస్తున్నాయి.గ్రామంలో నివసించే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.గత 20 రోజుల్లో ఆరుగురి వరస మరణాలతో గ్రామం ఉలిక్కిపడింది.ఉన్నట్టుండి అకస్మాత్తుగా మరణం సంభవిస్తుందని,ఆ గ్రామానికి చెందిన యువకులు తెలిపారు. గ్రామానికి ఏదైనా కీడు,వాటిలిందా లేక అనారోగ్య,సమస్య కారణంగా చనిపోతున్నారా.అర్థం కావడం లేదని నిత్యం ఎవరు చనిపోతారో అన్న భయంతో బ్రతుకుతున్నామని తెలిపారు.సంబంధిత అధికారులు గ్రామంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి హెల్త్ క్యాంప్ నిర్వహించి ప్రజలను రక్షించాలని గ్రామానికి చెందిన యువకులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం

- రైతులను మోసం చేసిన ప్రభుత్వం బి.ఆర్.ఎస్ మాత్రమే
- చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాం
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**అక్షర వేదం/పాలకుర్తి : ఏప్రిల్ 18:** పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, పాలకుర్తి, గుంటూరుపల్లి, పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఏం.ఎస్ రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, దళారులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు ప్రక్రియను నిర్వహించనున్నట్లు, రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర లభించడంతో పాటు సకాలంలో అందుతాయని తెలిపారు. నా పదవి కాలంలో మూడు పంటలకి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనడం జరిగినది. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సం" రైతుల శ్రమను దోచుకుందని, ఈ వేసంగి లో ప్రజా ప్రభుత్వం సహకారంతో పంటకు సాగు నీరు అందేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రభుత్వ అధికారులు, రైతు సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలతో ప్రత్యేక సమావేశంలో

# పాల్గొన్న మనాలి ఠాకూర్...



**అక్షర వేదం/పాలకుర్తి :ఏప్రిల్ 18:** రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలంలోని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలతో కలిసి వారి జీవన ప్రమాణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించిన రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, సిఎం నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులు, కూలీలు, మహిళలు, యువత తదితర విభాగాల అభివృద్ధికి అనేక మార్గదర్శక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు, పని రోజులు పెంపు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఆరోగ్యబీమా, రైతు బంధు, రైతు భరోసా, మహిళల ఆర్థిక స్వయం సహాయ సమితులకు మంజూరైన రుణ సబ్సిడీలు వంటి పథకాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.కూలీలతో కలిసి వారి సమస్యలు విని, పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**అక్షర వేదం/పాలకుర్తి : ఏప్రిల్ 18:** పాలకుర్తి మండలం జయ్యారం గ్రామంలో పేద కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యుడు ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్ధిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదల ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు12వేల పెట్టుబడి సహాయం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, ప్రజా ప్రభుత్వ తొలి ఏడాదిలోనే 50 వేలకు పైన ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహాయం, తెలంగాణ రైతంగానికి రక్షణ కవచంగా భూభారతి పథకం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకోసం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా 5 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు.బిజెపి,బిఆర్ఎస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, జిర్ణించుకోలేక ప్రజను ప్రక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధ్యక్షులు, ఉన్నారు.

# నరేంద్రమోదీని విమర్శించే స్థాయి నీది కాదు

- ప్రపంచ దేశాలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం కోరు కుంటున్నారు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** 2014 లో 11 వ స్థానంలో దేశాన్ని 5 వ స్థానంలో నిలిపి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపాలని సంకల్పంతో పని చేసే నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు.నేడు గద్వాల పట్టణంలోని డికె.బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ. ఈ.డి.కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో అద్దంకి దయాకర్ కనీసం దేశ ప్రధాని అన్న గౌరవం కూడా లేకుండా శాంతి భద్రతలు పాటించకుండా నరేంద్ర మోడీ పై నోటికొచ్చినట్లు మాట్లాడటం దారుణమన్నారు.మనీ లాండరింగ్ కేసులో ఈడి సంస్థలు దర్యాప్తులో, ఇరుక్కున్న రాహుల్ గాంధీ,సోనియా గాంధీ ల కుంభకోణం ఎక్కడ బయటపడుతుందోనని,ఇలాంటి ఆందోళనలు చేస్తున్నారన్నారు.త్వరలోనే ఈ కాంగ్రెస్ పార్టీ బాగోతం బయట పడుతుందన్నారు.పేపర్లలో పేరు కోసం,పబ్లిసిటీ కోసం అద్దంకి దయాకర్,మొరుగుతున్నడని పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు.గతంలో కూడా అద్దంకి దయాకర్ పాకిస్తానీ ప్రేమిస్తా అంటూ మత విద్వేషాలు కూడా రెచ్చగొడుతున్నాడని,దేశ ప్రధానిని దూషిస్తూ,శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్న అద్దంకి దయాకర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవాదాస్,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, గద్వాల మండల అధ్యక్షుడు చేను గోనిపల్లి శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# నిరుపేద మహిళకు సహృదయ చేయూత..!



**అక్షరవేదం/గోదావరిఖని: ఎప్రిల్18:** గోదావరిఖని విటల్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రమ భర్త 6సంవత్సరాల క్రితం చనిపోయారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలతో ఒక చిన్న రూమ్ లో నివసిస్తుంది. ఇల్లుగోడలు పాతవి కావడం, ఇంటి ముందు గోడ, బాత్రూం కూడా కూలిపోయింది. దీంతో ఆర్థిక పరిస్థితి బాగలేని వీరు నిర్మాణం చేపట్టలేని దీన పరిస్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, సహృదయ ఫౌండేషన్ యుఎస్ఏ, వ్యవస్థాపకులు బిందు తడివాక కి తెలపగా... ఒంటరి మహిళ పడుతున్న బాధ తనకు తెలుసునని ఇలాంటి వారికి తప్పక సాయం చేస్తానని వారు నిర్మిస్తున్న బాత్రూం నిర్మాణానికి అవసరమైన సిమెంటు, పైపులు, లేబర్ చార్జీలు ఇస్తానని తెలిపారు. దీంతో శుక్రవారం విటల్ నగర్ లోని రమ ఇంటికి వెళ్లి నీడ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ సహకారం తో చేయూతనందించారు. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఎక్కడో ఉండి కూడా నిరుపేదలకు సాయం చేయడం అనేది బిందు తాడివాక కి చెల్లిందని ఇలాంటి మంచి మనసుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక విద్యావేత్త సూర్యదేవర జ్యోతి, నసీమా భరోసా, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ దంపతుల స్ఫూర్తిదాయకమైన నిర్ణయం..!

- మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం
- దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్

**అక్షర వేదం/ఓదెల:** ఓదెలలోని సెంట్రింగ్ వర్క్, (ఆర్టిస్ట్ )కార్యక్రమాలు నిర్వహిస్తున్న రేగుల సువర్ణ – సదానందం దంపతులు గురువారం స్ఫూర్తిదాయకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. సువర్ణ సదానందం 25వ వివాహ దినోత్సవం సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం ఇద్దరి నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని దంపతులిద్దరూ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సంద్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెర్గు భీష్మాచారి, రాజమౌళి కి దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం దంపతులకు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆరెల్లి రాజమౌళి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి కుమారులు హర్షవర్ధన్ పార్థివన్ కూతురు మైథిలిపాటు కనికి రెడ్డి సతీష్ బైరి వినోద్. ఖ్యాతం మల్లేశం. సారంగం బంధువులు తదితరులు పాల్గొన్నారు. వీరిని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు నూక రమేష్ భీమనపల్లి పృథ్విరాజ్ చెరుకు శంకరయ్యఅభినందించారు.






# మానవత్వ సేవా పురస్కారం అందుకున్న సురభి శ్రీధర్.!

**అక్షరవేదం/గోదావరిఖని: ఎప్రిల్18:**

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్పూర్తి అకాడమీ గుర్తించి గురువారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ కు మానవత్వ సేవా పురస్కారాన్ని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్, కోడెల మంజుల, కోఆర్డినేటర్, లయన్ డాక్టర్, ఆకుల రమేష్, గౌరవ సలహాదారులు డాక్టర్ గూడూరు చేన్నారెడ్డి, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోశాధికారి డాక్టర్ కుమారస్వామి లు అందజేశారు. ఈ పురస్కారం రావడం ఎంతో ఆనందంగా ఉం దని, సంస్థకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవా దములు తెలుపుకుంటున్నామని శ్రీధర్ తెలిపారు. డా"సురభి శ్రీధర్ కు పురస్కారం రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత...

- కటింగ్లకు కాలం చెల్లింది..
- బిఆర్ఎస్ పాలనలో నిలువు దోపిడి: పెద్దపల్లి ఎమ్మెల్యే



**అక్షర వేదం/ఓదెల:** మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, హరిపురం, కొలనూరు, లంబాడీ తండా, నాంసానిపల్లి, ఓదెల, జీలకుంట గ్రామాలలో సింగిల్ విండో మరియు ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు, హమాలీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో 25వ డివిజన్ మహిళ సమాఖ్య సమావేశం...

**అక్షర వేదం/రామగుండం : ఏప్రిల్ 18:** రామగుండం శాసనసభ్యుడు రాజఠాకూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా 25వ. డివిజన్ కెసిఆర్ కాలనీ, చంద్రబాబు కాలనీ, మహిళ సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశం లో దాసరి సంబమూర్తి మాట్లాడుతూ... 15నెలల కాలములో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సమక్షమపథకాలు, రామగుండం లో శాసనసభ్యులు చేసిన అభివృద్ధి,ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని తెలియజెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో సమాఖ్య అధ్యక్షురాళ్ళు,ఆర్ పి లు. సభ్యులు, పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**అక్షర వేదం/వరంగల్:** గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్ రంగంపేటలో రూ.15 లక్షల ఎం.పి ల్యాడ్ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ, "కాంగ్రెస్ మాటలకే కాదు, చేతలకు ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వం. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే మా లక్ష్యం," అని అన్నారు. ప్రతి వార్డులో రోడ్లు, డ్రైన్లు నిర్మాణాన్ని ప్రాధాన్యంతో చేపడతామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, మంజూరైన పనులు నాణ్యతతో, సమయానికి పూర్తవాలని అధికారులను ఆదేశించారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కొనసాగుతుంది," అని నాయిని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, నాయకులు మహమ్మద్ సమద్, సయ్యద్ అజ్గర్, మాడిశెట్టి రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

- సిరిసిల్ల సీఐ మొగిలి



**అక్షర వేదం/ముస్తాబాద్:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఫిబ్రవరి నెలలో దొంగతననానికి పాల్పడిన ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మొగిలి తెలిపారు.వారి వివరాల ప్రకారం ఫిబ్రవరి నెలలో శు భోధయ సమైక్య సంఘం అధ్యక్షురాలు దేవిక అనే మహిళ ఐచర్ ట్రాక్టర్ తో పాటు కాజా కుట్టు మిషన్ చోరీకి గురైందని ఫిర్యాదు చేసింది. ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తులో భాగంగా సీఐ సాంకేతిక పరిజ్ఞానంతో నమ్మదగిన సమాచారం మేరకు ముస్తాబాద్ కు చెందిన షాదుల్,నరేందర్ రెడ్డి, సిద్దిపేటకు చెందిన సమీర్ లను నిందితులుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం తెలిసింది.వారి వద్ద ఒక ఐచర్ ట్రాక్టర్ తో పాటు ఓ కాజా కుట్టు మిషన్ స్వాధీనం చేసుకున్నారు.దొంగతనానికి ఉపయోగించిన ఒక ద్విచక్ర వాహనం కారు మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసి పై ముగ్గురిని రిమాండ్ కు తరలించామని సీఐ తెలిపారు.వీరికి సహకరించిన రావూరుకుల గ్రామానికి చెందిన మల్లేశం పరారీలో ఉన్నట్లు తెలిపారు. పై ముగ్గురు నిందితులు జల్సా లకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు.నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు ముస్తాబాద్ ఎస్సై గణేష్ పోలీస్ సిబ్బంది, బాల్ నర్సయ్య, రాజశేఖర్,ఖాసీం లను సిఐ అభినందించారు.

# తప్పుడు దస్తావేజులు సమర్పించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు...

- పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య

**అక్షర వేదం/పెద్దపల్లి:ఏప్రిల్ 18:** తప్పుడు దస్తావేజులు సమర్పించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ డి.రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి భూం నగర్ లోని సర్వే నెంబర్ 694 లో ఉన్న 309 చదరపు గజాల భూమి ఠాకూర్ శంకర్ సింగ్ 2009 లో కొనుగోలు చేశారని, ఆయన మరణం తర్వాత కూతురు ఠాకూర్ మధుమిత, తల్లి ఠాకూర్ శ్యామల తాము మాత్రమే హక్కుదారులమని తప్పుడు పత్రాలు చూపించి, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఉన్నట్లు మరిచి రిలిజ్ రైట్స్ డీడ్ పొందారని తెలిపారు. ఠాకూర్ శంకర్ సింగ్ కుమారుడు ఠాకూర్ అభిలాష్ సైతం అప్పటి కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ బాబుతో కుమ్మక్కై అతని తల్లి శ్యామల చనిపోయినట్లుగా తప్పుడు డెత్ సర్టిఫికెట్ ను సృష్టించి సదరు భూమిని ఠాకూర్ సాయి సంతోష్ కు పెద్దపల్లి సబ్ రిజిస్టర్ ను తప్పుదోవ పట్టిస్తూ విక్రయించారని అన్నారు.ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించినందుకు గాను ఠాకూర్ శంకర్ సింగ్ కుమార్తె ఠాకూర్ మధుమిత ఏ1, భార్య ఠాకూర్ శ్యామల ఏ2, కుమారుడు ఠాకూర్ అభిలాష్ ఏ3, ఠాకూర్ సాయి సంతోష్ ఏ4, ప్రస్తుతం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలో గ్రామపంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్న కిషోర్ బాబు ఏ5 గా పోలీసులు ఐపిసి 420,409,464,467 సెక్షన్ల కింద ఎఫైర్ నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి తహసిల్దార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రేమ సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు

**అక్షర వేదం/మంథని:ఏప్రిల్ 18:** ప్రేమ,సహనం శాంతికి నిర్వచనం క్రీస్తు ప్రభువు అని ఆయన చూపించిన మార్గంలో అందరు నడుస్తూ ప్రపంచం శాంతిమయం కావాలని,క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి దిక్సూచి అని,యేసు అనుగ్రహం అందరిపై ఉండాలని పాస్టర్ దూడ మహేష్ పేర్కొన్నారు. క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా శుక్రవారం రోజు మంథని మున్సిపల్ పరిధి శ్రీపాద కాలనీలో గల సీయోను చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల్లో ఆయన మాట్లాడుతూ భక్తుల కోసం ప్రాణ క్రీస్తు బోధనలుఅ క్రీస్తు పూర్వమని సూచించిన మార్గంలో నడుస్తూ జీవిత సందేశంగా మానవ జీవి అనంతరం శ్రీపాద కాలనీ చర్చి నుండి అంబేద్కర్ చౌక్ వరకు సిలువ ధ్యాన సువార్త ర్యాలీని నిర్వహించారు.పాస్టర్ మంథని మార్క్,అజ్మీరా దయారాజు, కలువల సామ్యూల్,సంఘ పెద్దలు అంకరి కుమార్,ఎం కే జోసెఫ్,మంథని ప్రసాద్,అందే రమేష్,రామగిరి కుమార్,ఈర్ల సదానందంతో పాటు స్త్రీల కమిటీ నాయకులు హేమలత పద్మజ,ప్రేమాలత తదితరులు పాల్గొన్నారు..




# ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్‌ను సన్మానించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



**అక్షర వేదం/ఇల్లందకుంట: ఏప్రిల్ 18:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం నూతన కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన ఇంగిలే రామారావు, ఆలయ పాలకవర్గాన్ని టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సౌడమల్ల. యోహాన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ రామారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించినందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయాన్ని భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించి ఆలయ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ భూపతి సంతోష్, ఎండి ఖాజా ఖాన్, కందుకూరి రాజు, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, కండెం వంశీ, నాగపురి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకై కబడ్డీ టోర్నమెంట్...

- పోలీసుల వినూత్న కార్యక్రమం
- ఏప్రిల్ 25 నుంచి కబడ్డీ టోర్నమెంట్




**అక్షర వేదం/తాండూర్:** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం :సమాజంలో డ్రగ్స్ శాశ్వతంగా నిర్మూలించేందుకు తాండూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యువత డ్రగ్స్ వైపు దృష్టి సారించకుండా ఉండేందుకు , డ్రగ్స్ రహిత సమాజమే ధ్యేయంగా పోలీసులు నడుం బిగించారు . తాండూర్ సీఐ కుమారస్వామి, నేతృత్వంలో తాండూర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో బెల్లంపల్లి సబ్ డివిజనల్ స్థాయిలో పెద్ద ఎత్తున కబడ్డీ టోర్నమెంట్ , నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు . తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కుమారస్వామి వివరాలు వెల్లడించారు . బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ప్రతి మండలానికి రెండు టీము లు ఈ టోర్నమెంట్లో పాల్గొనవచ్చన్నారు . మొత్తం 20 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్ ను ఏప్రిల్ 25న రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా ప్రారంభించనున్నారన్నారు . యువత చైతన్యవంతులైతేనే డ్రగ్స్ ను సమాజం నుంచి ప్రాలద్రోలవచ్చన్నారు . ఈ కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొని కార్యక్రమాన్ని , పోలీసుల అనుకున్న లక్ష్యం నెరవేరేలా చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో తాండూర్ మాదారం కన్నెపల్లి ఎస్ఐలు కిరణ్ కుమార్ సౌజన్య గంగారాములు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు అడ్మిషన్ల గండం

- టార్గెట్ నింపితేనే ఉద్యోగం, వేతనం అంటున్న యజమాన్యం
- మొండికేస్తే పస్తులే ..: ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్



**అక్షర వేదం/మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ.. మండలంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులను మండుటెండలో తిప్పుతూ.. ఉపాధ్యాయుల ఊపిరి తీస్తున్నారన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయునికి ఇంత మంది పిల్లల్ని అడ్మిషన్ చేయాలని టార్గెట్ ఇస్తూ.. ఒత్తిళ్లు తెస్తున్నారు. అసలే ప్రైవేటు కొలువు, ఆపై నిరుద్యోగం ,భార్యా పిల్లలు ,రోజువారి పొట్ట గడవాలంటే యాజమాన్యం చెప్పినట్టుగా తలూప వలసిందే ,6 నుండి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు అయిపోయినప్పటికీ, టీచర్లు ఖాళీగా ఉంటున్నారనే నెపంతో ..ముగ్గురు, నలుగురు ఉపాధ్యాయులను జత చేసి పట్టణంలోని వివిధ వార్డులకు డోర్ టు డోర్ ప్రచారం చేపిస్తూ.. ఉన్నత చదువులు చదివిన వాళ్ళని వింతగా వీధులలో తిప్పుతూ.. వారు చదివిన చదువుకు విలువ లేకుండా.. ఇంటింటి కి వెళ్లి సారు .మేడం ..సారు.. మేడం ..అంటూ.. విద్యార్థుల ఇంటి గేట్ల ముందు నిలబెడుతున్నారు . ఒకటి నుండి ఆరో తరగతి పిల్లలకు తక్కువ ఫీజు తీసుకుంటున్నాము, మాది స్టాండర్డ్ కలిగిన విద్యా సంస్థని ,మాటలు చెప్పడమే బోధన అవుతుంది .రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగి, 42 నుండి 44 డిగ్రీల ఉష్ణోగ్రతతో వాతావరణం వేడెక్కి ఉంటే .. ఇంత ఎండలో ప్రైవేటు విద్యాసంస్థలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కర్మానికి, ఎండలో తిప్పడం వల్ల వడగాల్లకు గురై , వాంతులు, విరేచనాలు ,తలనొప్పి తో బింబెత్తుతున్నారు. ఆరోగ్యం క్షీణించి ఒక్కరోజు సెలవు అడిగితే ...పరీక్ష సమయంలో సెలవుకు పర్మిషన్ ఇస్తారా ..?అంటూ.. పలు ఇబ్బందులకు గురి చేస్తూ.. ప్రైవేట్ పాఠశాల అంటేనే ..భయపడే విధంగా.. నేటి యాజమాన్యాల ధోరణి ఉంది అంటున్నారు. ఇప్పటికే ..ప్రైవేటు పాఠశాలలు ఉపాధ్యాయులుగా చేయాలంటే ..ఎవరు సుముఖత చూపడం లేదు, ఇలా.. ఉపాధ్యాయులను టార్గెట్ చేస్తూ ..యజమాన్యాలు వారి ఇంట్లో నుండి జీతాలు ఇస్తున్నట్లుగా ప్రవర్తించడం వల్ల, నేటి యువత ప్రైవేట్ స్కూలు ఉపాధ్యాయునిగా రావడానికి ఇష్టపడడం లేదు, ఇలానే యాజమాన్యాల ఆలోచన విధానం మార్చుకోకుండా.. ఉపాధ్యాయులపై ఒత్తిళ్లు అధికం చేస్తే ,రానున్న రోజుల్లో విద్యార్థులకు విద్య నేర్పే గురువులు ఈ వృత్తికి వీడ్కోలు చెప్పవలసి ఉంటుందంటున్నారు.



# సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ

**అక్షర వేదం/జోగులంబ గద్వాల్:** గద్వాల నియోజకవర్గం లోని ధరూర్ మండల కేంద్రంలో తెలంగాణ భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ లక్ష్మీనారాయణ సభా స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్ల విషయాలను తెలుసుకోవడం జరిగింది రేపు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎమ్మార్వో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అజయ్, రిజ్వాన్, రెహమాన్, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కని కలిసిన ఎస్సీ రిజర్వేషన్ సమితి...



**అక్షర వేదం/రామగుండం:ఏప్రిల్ 18:** తెలంగాణ రాష్ట్ర శ్రీ శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూర్య ( సీతక్క) ని మర్యాదపూర్వకంగా ములుగు క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు భూసిపాక సంతోష్ మహారాజ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి సంస్థను అభినందిస్తున్నాను, రాబోయే రోజుల్లో దళితుల అభ్యున్నతి కోసం దళితుల అభివృద్ధి కోసం, దళిత హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని, దళితుల సమస్యల పైన పోరాడుతూ, ఎస్ఆర్పిఎస్ సంస్థ మరింత బలోపేతం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా సభ్యులను అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో , ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె రాజు, అశోక్, కిరణ్, భాస్కర్, సురేష్, అంజయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప జాతరలో చల్మెడ



**అక్షర వేదం/కోనరావుపేట:** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని బీరప్ప జాతర శుక్రవారం నిర్వహిస్తుండగా బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై మొక్కులు సమర్పించారు. లక్ష్మీ నరసింహారావు కు బీరప్ప జాతర నిర్వాహకులు, గ్రామస్తులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో ఛైర్మన్ బండ నర్సయ్య, మండల అధ్యక్షుడు దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు కదిరే శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, వంశీ, మల్లేష్, గోపుపరశురామ్, గంగాధర్, మందాల శ్రీనివాస్, శివతేజ, అశోక్ తదితరులు ఉన్నారు.

# శివ సాయి కంపనీ అభివృద్ధిపై సమీక్ష

**అక్షర వేదం/కోల్డ్ సిటీ:** శివ సాయి మల్టీప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వార్షిక సమావేశం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో సంస్థ డైరెక్టర్ నాగుల కమల ఆధ్వర్యంలో కంపెనీ అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరిగింది. సంస్థలో పనిచేస్తున్న పలువురు సీనియర్ లు పాల్గొనగా సంస్థ పనితీరు,వ్యాపార అభివృద్ధి,సందేహాలు తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు.భవిష్యత్తులో కంపెనీ ప్రాచుర్యం,వ్యాపార అభివృద్ధి,గుర్తింపు ఎలా పొందాలో సంస్థలో పనిచేస్తున్న ఇబ్బందికి తగిన సలహాలు,సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఆర్ఎస్ బండారి సరిత,దొంత కనక లక్ష్మి,ఏఆర్ఎస్ సరిత, ఎస్డిఎస్ పెరుగండ స్వాతి,కార్యాలయ సిబ్బంది,అకౌంటెంట్స్ దివ్య,కిరణ్,బోయిన శ్రీలత,ఆడెపు సంధ్యలు పాల్గొన్నారు.



# చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి డివాల్డ్ బ్రెవిస్

**• గాయం కారణంగా టోర్నీకి దూరమైన గుర్జప్‌నీత్**

చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులకు అదిరే న్యూస్. గాయం కారణంగా టోర్నీకి దూరమైన పేసర్ గుర్జప్‌నీత్ సింగ్‌కు రిప్లేస్‌మెంట్ ప్రకటించింది. అతడి స్థానాన్ని సౌతాఫ్రికా 21 ఏళ్ల యంగ్ బ్యాటర్ డివాల్డ్ బ్రెవిస్ భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది. బ్రెవిస్?ను చెన్నై రూ.2.2 కోట్ల ధరకు తీసుకుంది. దీంతో ప్రస్తుత సీజన్?లో మిగిలిన మ్యాచ్?లకు బ్రెవిస్ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. 81 టీ20లు ఆడిన బ్రెవిస్ 1787 పరుగులు చేశాడు. ఇందులో 162 స్కోర్ అత్యధికం. ఇక 2022లో ఐపీఎల్?లో అడుగుపెట్టిన బ్రెవిస్ మూడు సీజన్లలో ముంబయి ఇండియన్స్?కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్?లో మొత్తం 10మ్యాచ్?ఆడిన ఈ యంగ్ డైనమిక్ 230 పరుగులు చేశాడు. టీ 20ల్లో దూకుడుగా ఆడడం బ్రెవిస్ స్పెషాలిటీ. క్రీజులో ఉన్నంతసేపు ధనాధన్ షాట్లతో అలరిస్తుంటాడు. దీంతో ఈ చిచ్చర పిడుగు బ్రెవిస్?కు 'బేబీ ఏబీడీ' అనే పేరు వచ్చింది. బ్రెవిస్ రాకతో చెన్నై జట్టు బ్యాటింగ్ బలం పెరగనుంది. అటు ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీలవుతున్నారు. ఇకపై ఆడనున్న మ్యాచ్?ల్లో అద్భుతంగా రాణించాలని ఆశిస్తున్నారు. అయితే గతేడాది జరిగిన మెగా వేలంలో డివాల్డ్ బ్రెవిస్?ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. దీంతో ఈ యంగ్ స్టర్ అన్?సోల్డ్?గా మిగిలిపోయాడు. తాజాగా గుర్జప్?నీత్ సింగ్ గాయంతో దూరం కాగా, బ్రెవిస్?కు మళ్లీ ఐపీఎల్ అడే ఛాన్స్ దక్కింది. అయితే రిప్లేస్?మెంట్?లో బ్రెవిస్?ను తీసుకోవాలన్నది ధోనీ ఆలోచన అని తెలుస్తోంది! కాగా, చెన్నై తమ తదుపరి మ్యాచ్?లో ముంబయి ఇండియన్స్?ను ఢీ కొట్టనుంది. ఆదివారం (ఏప్రిల్ 20) వాంఖడే స్టేడియం వేదికగా ఈ మ్యాచ్? జరగనుంది. ప్రస్తుత ఐపీఎల్?లో చెన్నై పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్?లు ఆడగా, అందులో సీఎస్కే రెండే విజయాలు నమోదు చేసింది. ఫలితంగా 4 పాయింట్లతో పట్టికలో అట్టడుగు (10వ స్థానం)లో ఉంది. ఈ సీజన్?లో చెన్నై ఇప్పటికే సగం మ్యాచ్‌లు ఆడేసింది. ఇక ప్లే ఆఫ్స్?కు అర్హత సాధించాలంటే ఇకపై ఆడనున్న ఏడు మ్యాచ్‌ల్లో కనీసం ఆరింట్లో నెగ్గాల్సిందే!

# చాహల్ నువ్వంటే చాలా ఇష్టం!

**• పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా**



ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇటీవలే కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై అత్యంత స్వల్ప స్కోరును (112) కాపాడుకుని అదిరే విజయాన్ని సాధించింది. ఈ మ్యాచులో చాహల్ 4/28 దెబ్బకు కేకేఆర్ 95 పరుగులకే చాపచుట్టేసింది. దీంతో చాహల్ పై పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా ప్రశంసల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే 2009లో తామిద్దరు కలిసి దిగిన ఫొటోను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్ వైరల్ గా మారింది. అలానే ఇప్పుడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో కలిసి పంజాబ్ మ్యాచ్ ఆడుతోన్న సందర్భంగా చాహల్ తో కలిసి చేసిన చిట్ చాట్ వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో కూడా ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటోంది."ఎలా మొదలైంది ఇప్పుడు ఎలా సాగుతోంది. అప్పట్లో 2009లో కింగ్స్ కప్ సందర్భంగా చాహల్ ను కలిశాను. అప్పుడు నేను క్రికెట్ కు కొత్త. అతనేమో అండర్ 19 క్రికెటర్. ఇన్నేళ్ల ప్రయాణంలో అతడు అద్భుతమైన క్రికెటర్ గా ఎదిగాడు. అతడి పోటీతత్వం నాకు నచ్చుతుంది. అందుకే అతడు నా జట్టులో ఉండాలని అనుకుంటాను. నేను చాహల్ కు బిగ్ ఫ్యాన్. ఎందుకంటే గత మ్యాచులోని అతడి ప్రదర్శనే ఇందుకు కారణం. ఎన్నో ఏళ్లుగా అతడు ఇలానే రాణిస్తున్నాడు." అని క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది ప్రీతి జింటా.

# సన్‌రైజర్స్ బౌలర్లు విఫలం



బ్యాటర్లు భారీ స్కోర్ చేయకుండా విఫలమై తక్కువ లక్ష్యం విధించగా దానిని కాపాడడంలో సన్‌రైజర్స్ బౌలర్లు విఫలమై కీలకమైన మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. వికెట్లు తీయడానికి బౌలర్లు తీవ్రంగా శ్రమించారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ ఒక్క వికెట్ తీయకపోవడం గమనార్హం. కెప్టెన్ పాట్ కమిన్స్ 3 వికెట్లు తీసి విజృంభించినా ఫలితం లేకపోయింది. ఈషాన్ మలింగ్ రెండు వికెట్లు తీయగా.. హర్షల్ పటేల్ 1 వికెట్ పడగొట్టాడు. స్కోర్‌ను సమం చేసిన వేళ ఒక్క పరుగు కోసం ముంబై ఇండియన్స్ దాదాపు పది నిమిషాలు ఎదురుచూసింది. ఈషాన్ మలింగ్ వేసిన 17వ ఓవర్ అద్భుతంగా మారింది. ఆ ఓవర్‌లో రెండు వికెట్లు దక్కాయి. ఒక్క పరుగు తీసేందుకు హార్దిక్ పాండ్యా సిక్స్‌కు ప్రయత్నించగా అది ఇషాన్ కిషన్ చేతిలో పడింది. దీంతో పాండ్యా విన్నింగ్ షాట్ ఆడదామనే ఆశ తీరలేదు. ఆ తర్వాత వచ్చిన బ్యాటర్ నమన్ ఎల్‌బీడబ్ల్యూ కావడంతో ముంబై అభిమానులు షాక్‌కు గురయ్యారు. గెలుపు ముందర రెండు వికెట్లు ఏమిటని విస్తుపోయారు. ఒక్క పరుగు రాకపోవడమేమిటని పిచ్చిలేసిన తిలక్ వర్మ 18వ ఓవర్ తొలి బంతికే బ్యాట్‌ను ఉన్నఫళంగా తిప్పేసి వెనకకు పంపించాడు. దాంతో ఫోర్ లభించగా ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం దక్కింది. కాగా గత మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసి అత్యధిక స్కోర్ ఛేజ్ చేసిన సన్‌రైజర్స్ మళ్లీ బోల్తా కొట్టింది. మరో సంచలన ప్రదర్శన ఉంటుందని యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూడగా ఆరెంజ్ ఆర్మీ పూర్తి నిరాశపర్చింది. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏమాత్రం పోరాటం చేయకుండా చేతులెత్తేశారు. బ్యాటింగ్‌లో బద్దకం.. సత్తువ లేని బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించింది. వాంఖడే స్టేడియంలో జరిగిన పోరులో 4 వికెట్ల తేడాతో నెగ్గి సొంత గడ్డపై ముంబై మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌కు దిగింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 162 పరుగులు చేసింది. టాపార్డర్లు బ్యాట్ ఝుళిపించడంలో పూర్తిగా విఫలమయ్యారు. పవర్ ప్లేలో రికార్డు స్కోర్ చేసిన బ్యాటర్లు తడబడ్డారు. గత మ్యాచ్ సెంచరీవీరుడు అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. 28 బంతుల్లో 40 పరుగులు చేసి ఔటవగా.. ట్రావిస్ హెడ్ 28 పరుగులకే పరిమితమవగా.. ఇషాన్ కిషన్ 2 పరుగులకే ఔటవడంతో ఆరెంజ్ ఆర్మీకి భారీ దెబ్బ తగిలింది. నితీశ్ కుమార్ రెడ్డి (19) భారీ స్కోర్ చేయలేకపోగా.. హెన్రిచ్ క్లాసెన్ 37 పరుగులతో పర్వాలేదనిపించాడు. యువ బ్యాటర్ అనికెట్ వర్మ చివర్లో మెరుపులతో 18 పరుగులు చేయగా.. పాట్ కమిన్స్ (8) ఆఖర్లో సిక్స్‌తో ఇన్నింగ్స్ పూర్తి చేశాడు. తమ సొంత గడ్డపై ముంబై బౌలర్లు అద్భుతమైన బౌలింగ్‌తో సన్‌రైజర్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. భారీ స్కోర్‌పై కన్నేసిన ఆరెంజ్ ఆర్మీని తక్కువ స్కోర్‌కు పరిమితం చేశారు. మొదటి బంతి నుంచి ఆఖరి బంతి వరకు పరుగుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ముంబై బౌలర్లు తమ వ్యూహంలో విజయం సాధించారు. విల్ జాక్స్ 2 వికెట్లతో సత్తా చాటగా.. సీనియర్ బౌలర్ బుమ్రాతోపాటు బౌల్ట్, కెప్టెన్ హార్దిక్ పాండ్యా తలా ఒక్కో వికెట్ తీశారు. తక్కువ స్కోర్ ఛేదించడానికి బరిలో దిగిన ముంబై ఇండియన్స్ సునాయమాసంగా మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. 18.1 ఓవర్లకు 4 వికెట్లు కోల్పోయి 166 పరుగులు సాధించి మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ప్రత్యర్థి బ్యాటర్ల మాదిరిగానే ముంబై బ్యాటర్లు కూడా పరుగులు తీసేందుకు కష్టపడ్డారు. ఏ బ్యాటర్ కూడా భారీ స్కోర్ చేయలేక తడబడి 6 వికెట్లు కోల్పోవాల్సి వచ్చింది. రియాన్ రికల్టన్ (31), రోహిత్ శర్మ (26), విల్ జాక్స్ (36), సూర్యకుమార్ యాదవ్ (26) తక్కువ స్కోర్ అయినా కూడా విజయంలో కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులు చేయగా.. నమన్‌ధీర్ పరుగు చేయకుండానే వెనుదిరగా.. తిలక్ వర్మ 21 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించాడు.



# అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలన్నాను

**• వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు**

**• అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను**

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలో వ్యూహాలు రచించడం, సరదా చర్యలతో ఉండటమే కాదు.. సహచర ఆటగాళ్లతో అప్పుడప్పుడు కోపంగా కూడా ప్రవర్తిస్తాడన్న సంగతి తెలిసిందే. అందరిముందే వారిని గట్టిగా తిడుతూ కూడా కనిపిస్తుంటాడు. అలా 2024లో ఇంగ్లాండ్ తో టెస్ట్ మ్యాచ్ జరుగుతున్న సమయంలో అతడు.. టీమ్ మేట్స్‌ను ఫ్రస్టేషన్‌తో అన్న మాటలు స్టంప్ మైకులో రికార్డై తెగ వైరల్ అయ్యాయి. తాజాగా ఆ సందర్భాన్ని గుర్తు చేసుకున్న హిట్ మ్యాన్.. అలా ఎందుకు అన్నాడో వివరించాడు."మీరేమైనా గార్డెన్‌లో వాకింగ్ కు వచ్చారా.." అంటూ సహచర ఆటగాళ్లను తీవ్ర స్వరంతో మందలించాడు రోహిత్ శర్మ. దాని గురించి మాట్లాడుతూ.. "ఆరోజు వైజాగ్‌లో మ్యాచ్. అప్పుడు ఓవర్ ముగిసిన సమయంలో మా ఆటగాళ్లు.. ఏదో గార్డెన్ లో వాకింగ్‌కు వచ్చినట్లుగా ప్రశాంతంగా అటు ఇటు తిరుగుతున్నారు. ఒక్కరు కూడా పరిగెత్తడం లేదు. మైదానంలో చురుగ్గా అస్సలు కనిపించలేదు. నేను స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్నాను. మ్యాచ్ ఎక్కడ చేజారిపోతుందేమోనని అనిపించింది. అది మాకు ఎంతో ముఖ్యమైన గేమ్. మేం గెలిచి తీరాల్సిన మ్యాచ్ అది. అందుకే ఈరోజు అందరూ ఇంకాస్త ఎక్కువగా శ్రమించాలి అని అందరికీ ఆ రోజు ఉదయాన్నే గట్టిగా చెప్పాను. కానీ వాళ్లు మాత్రం మైదానంలో సరదాగా తిరుగుతున్నారు. దీంతో రెండు మూడు ఓవర్లు చూశా. క్రికెట్ ఇలా ఆడకూడదు. అందుకే నాకు కోపం వచ్చింది. ప్రత్యర్థి జట్టు భాగస్వామ్యాలను విడదీయాలని చెప్పాను. అలాంటి పరిస్థితుల్లో అందరూ కలిసి శ్రమిస్తేనే ఫలితం వస్తుంది. కానీ అప్పుడు మా వాళ్లంతా ఎవరి పనిలో వాళ్లు బిజీగా ఉన్నట్లు కనిపించింది. అందుకే అలా అన్నాను" అని రోహిత్ శర్మ అప్పుడు జరిగిన సంఘటనను వివరించాడు.ప్రస్తుతం రోహిత్ శర్మ.. ఐపీఎల్ 2025లో సరైన ప్రదర్శన చేయట్లేదు. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగుతున్నాడు. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లలో 13.67 సగటుతో కేవలం 82 పరుగులు మాత్రమే చేశాడు. ఇక రీసెంట్ గా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై జరిగిన మ్యాచ్‌లో కూడా రోహిత్ భారీ స్కోర్ చేయలేకపోయాడు. 16 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఉన్నది కాసేపే అయినా తనదైన స్టైల్ లో దూకుడుగా అదిరిపోయే షాట్లు ఆడాడు. అందులో 3 సిక్సర్లు కూడా ఉన్నాయి.



# గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో దాసున్ షనక

**• గుజరాత్ టీంలో కీలక మార్పు**

గుజరాత్ టైటాన్స్ తన స్క్వాడ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ స్థానంలో మరో ఆటగాడిని తీసుకుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో ఫిలిప్స్ గాయపడ్డాడు. ప్రసిధ్ కృష్ణ బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇషాన్ కిషన్ పరుగు కోసం ప్రయత్నించగా, రనౌట్ చేసే క్రమంలో తొడ కండరాలగాయానికి ఫిలిప్స్ గురయ్యాడు. దీంతో వెంటనే అతడిని డ్రెస్సింగ్ రూంకి తరలించి, చికిత్స అందించారు. ఆ తర్వాత గాయం తీవ్రత తెలియడంతో మెరుగైన చికిత్స కోసం తనని న్యూజిలాండ్ పంపించారు. ఈ సీజన్ లో గుజరాత్ తరపున ఆడుతున్న ఫిలిప్స్ కు తుదిజట్టులో ఆడే అవకాశం రాలేదు. సన్ పై మాత్రం ఫీల్డింగ్ చేసి, అన్ లక్కీగా గాయపడ్డాడు. అతని స్థానంలో శ్రీలంకకు చెందిన మాజీ కెప్టెన్ దాసున్ షనకను గుజరాత్ టీమ్ తీసుకుంది. దీనికి ఐపీఎల్ మేనేజ్మెంట్ కూడా ఆమోదం తెలిపింది. ఐపీఎల్లో ఇప్పటివరకు మూడు జట్ల తరపున ఫిలిప్స్ ప్రాతినిధ్యం వహించాడు. గతంలో రాజస్థాన్ రాయల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడినా, తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఇప్పటివరకు కేవలం 8 మ్యాచ్ లే ఆడాడు. ఇక గతేడాది మెగావేలంలో తనను గుజరాత్ రూ.2 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్ లు ఆడినప్పటికీ, ఫిలిప్స్ కు తుదిజట్టులో చాన్స్ దొరకలేదు. గత చాంపియన్స్ ట్రోఫీలో ఫీల్డర్ గా అందరి దృష్టిని ఫిలిప్స్ ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఇక సబ్ స్టిట్యూట్ ఫీల్డర్ గా గాయపడటంతో ఈ సీజన్ లో ఫిలిప్స్ ప్రస్థానం ముగిసినట్లయ్యింది. మరోవైపు షనకతో రూ. 75 లక్షలకు జీటీ ఒప్పందం చేసుకుంది. లంక ఆల్ రౌండర్ షనకకు ఆల్ రౌండర్ గా మంచి గుర్తింపు ఉంది. జాతీయ జట్టు తరపున 102 టీ20 మ్యాచ్ ల్లో 5 అర్ధ సెంచరీలు చేయగా, 33 వికెట్లు తీశాడు. అలాగే 71 వన్డేలు, 6 టెస్టులు ఆడాడు. ఇక టీ20 ఫార్మాట్ లో జరిగిన ఆసియా కప్ 2022ను లంక గెలవడంతో సారథిగా షనక కీలకపాత్ర పోషించాడు.ఇక 2023లోనూ రీప్లేస్ మెంట్ గా షనక.. గుజరాత్ తరపున ఆడాడు. ఆ సీజన్ లో కేన్ విలియమ్సన్ గాయపడటంతో అతని స్థానంలో షనకను తీసుకున్నారు. ఈ సీజన్ లో గుజరాత్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్ ల్లో నాలిగింటిలో గెలుపొంది, రెండింటిలో ఓడిపోయింది. దీంతో 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నెం. 2 పొజిషన్ లో ఉంది. 2022 లో చాంపియన్ గా నిలిచిన గుజరాత్,, తర్వాత ఏడాది రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఇక తర్వాతి మ్యాచ్ ను శనివారం అహ్మదాబాద్ లో టేబుల్ టాపర్ ఢిల్లీ క్యాపిటల్స్ తో గుజరాత్ ఆడనుంది.





# విజయవాడలో కీర్తి సురేశ్ సందడి

విజయవాడలో టాలీవుడ్ మహానటి కీర్తి సురేశ్ సందడి చేశారు. నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఓ షాపింగ్ మాల్ ఓపెనింగ్‌కు వచ్చారు.కీర్తి సురేశ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నటితో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. ఇందుకు సంబంధిం చిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. నేను శైలజా' అనే మూవీతో తెలుగు ప్రేక్షకులని పలకరించింది కీర్తి సురేశ్. ఆ తర్వాత 'మహానటి'తో ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. ఈ సినిమాతో జాతీయ ఉత్తమనటిగా అవతరించింది. ఆ తర్వాత తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో వరుస పెట్టి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం కీర్తి ఓ క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కీర్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి రాధికా ఆప్టే కీలక పాత్రలో నటించబోతుంది.

# అర్జున్ సన్నాఫ్ వైజయంతి

**● పాత కథకు కొత్త మెరుగులు**

నిర్మాణంలో ఉండగానే చర్చనీయాంశమైన సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. కల్యాణ్‌రామ్ సినిమా అనగానే మాస్ ఆడియన్స్ సినిమాపై ఆసక్తి చూపించడం సాధారణం. ఈ సినిమాలో ఆయనకు సీనియర్ నటి విజయశాంతి కూడా తోడవ్వడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. పైగా తల్లీకొడుకుల నేపథ్య కథాంశంతో రూపొందిన ఈ సినిమాలో విజయశాంతి తనకు బాగా కలిసొచ్చిన పోలీసాఫీసర్ రోల్ చేశారు. కల్యాణ్‌రామ్ పాత్ర అత్యంత శక్తిమంతంగా ఉంటుందని ప్రమోషన్స్‌లో మేకర్స్ తెలియజేశారు. కథలోకి వెళితే..వైజయంతి(విజయశాంతి) సిన్సియర్ ఐపీఎస్ ఆఫీస్. ఆమెకు ఒక్కకానొక్క కొడుకు అర్జున్(కల్యాణ్‌రామ్). అర్జున్‌ని ఎలాగైనా ఐపీఎస్ ఆఫీసర్‌గా చూడాలనేది వైజయంతి కల. అందుకు తగ్గట్టే తనను ఐపీఎస్ చదివిస్తుంది. ట్రైనింగ్ కోసం ఢిల్లీ పంపిస్తుంది. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుకొని తిరిగిరావాల్సిన అర్జున్.. వెళ్లిన అయిదోరోజే తిరిగి వచ్చేస్తాడు. కారణం తన తండ్రి మరణం. నేవీ అధికారి అయిన తన తండ్రి సముద్రంలో ప్రమాదవశత్తూ మరణించాడని పోలీసులు చెబుతారు. నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు.. అదో హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్.. తన తండ్రిని చంపిన వ్యక్తులపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ.. అర్జున్‌ని వైజయంతి వారిస్తుంది. చట్టప్రకారం దోషులకు శిక్షపడేలా చేస్తానని, నువ్వు ఐపీఎస్ పూర్తి చేయాలని చెప్పి కొడుకుని మళ్లీ ట్రైనింగ్‌కి పంపిం చేస్తుంది. ఏడాది తర్వాత అర్జున్ శిక్షణ ముగించుకొని తిరిగొస్తాడు. తన తండ్రి కేసుకు సంబంధించిన జడ్జిమెంట్ ఆరోజే. అర్జున్ తండ్రిది హత్య కాదని, అది ప్రమాదవశత్తే జరిగిందని కోర్టు తీర్పు ఇస్తుంది. హంతకులు కోర్టు నుంచి బయటకొస్తూనే వైజయంతిని అవమానంగా మాట్లాడ తారు. అన్యాయం ముందు చట్టం, న్యాయం ఓడిపోవడం కళ్లారా చూస్తాడు అర్జున్. తన కళ్లముందే తల్లిని అవమానిస్తుంటే భరించలేకపోతాడు. అతని కోపం కట్టలు తెంచుకుంటుంది. కోర్టు ఎదురుగానే హంతకుడ్ని కొట్టి చంపేస్తాడు. అంతేకాదు, తన తండ్రి హత్యకు కారణమైన ముఠాలో 41మందిని నరికి చంపేస్తాడు. ఐపీఎస్ కావాల్సిన కొడుకు కంటిముందే హంతకుడుగా మారడం చూసిన వైజయంతి నిశ్చేష్టురాలైపోతుంది. గూండాగా మారిన కొడుకు మీదే యుద్ధానికి సిద్ధమవు తుంది. మరి విధి విడదీసిన ఈ తల్లీబిడ్డలు మళ్లీ ఎలా కలిశారు? ఐపీఎస్ అవ్వాల్సిన అర్జున్ గూం డాగా మారి సాధించిందేంటి? అన్నదే సినిమా కథ.భావోద్వేగాలతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్ ఇది. దర్శకుడు ప్రదీప్ చిలుకూరి సినిమాను నడిపించిన విధానం బావుంది. హీరోను గూండాగా ఓపెన్ చేసి, తాను అలా మారడానికి గల కారణాన్ని హృద్యంగా చెప్పిన తీరు బావుంది. తండ్రిని చంపిన వారిపై పగతీర్చుకోవడం.. కష్టాల్లోవున్న జనాలకు అండగా నిలవ డం.. కథలో ప్రధానమైన అంశాలు ఈ రెండు అయితే.. వీటికి తోడు డ్రగ్స్‌ని, మాఫియాని కూడా లింక్ చేశాడు దర్శకుడు. ఒకడ్ని మించిన ఒకడ్ని విలన్‌గా పరిచయం చేసుకుంటూ.. ఒకడి తర్వాత ఒకడ్ని చంపుకుంటూ మొత్తంగా తెరంతా రక్తపాతాన్ని సృష్టించేశాడు దర్శకుడు ప్రదీప్ చిలుకూరి. యాక్షన్ ఎపిసోడ్స్ అన్నీ బావున్నాయి. ఓ దశలో కథలోని ఎమోషన్‌ని యాక్షన్ డామినేట్ చేసిందా అనిపిస్తుంది.






# గుడి కావాలంటున్న ఊర్వశి రౌతేలా

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌతేలా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ఫ్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఓక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కవైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.





# బద్రీ..రీ రిలీజ్‌కు సన్నాహాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కెరీర్ తొలినాళ్లలో వచ్చిన సినిమా బద్రి. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ కొడుతున్న టైమ్ లో పూరి జగన్నాథ్ ని దర్శకునిగా పరిచయం చేస్తూ చేసిన సినిమా బద్రి. 2000లో విడుదలైన ఈ సినిమా సెన్సేషన్ క్రియేట్ చేసింది. మరి ముఖ్యంగా పవర్ స్టార్ చెప్పిన 'నువ్వు నంద అయితే నేను బద్రి బద్రీనాధ్ అయితే ఏంటి అన్నటువంటి డైలాగ్స్ యూత్ లో మంచి క్రేజ్ ను తీసుకువచాయి. పవర్ స్టార్ బెస్ట్ సినిమాలో బద్రికి స్పెషల్ ప్లేస్ ఉంటుంది. కాగా ఇప్పుడు మరోసారి బద్రి తన మాస్ మ్యానరిజం చూపించేందుకు రెడీ అవుతున్నాడు. టాలీవుడ్ లో ఇటీవల రీరిలీజ్ ట్రెండ్ జోరుగా సాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బద్రి కూడా రిరిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఎప్పుడో రీరిలీజ్ కావాల్సి ఉంది కానీ అనుకోని కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. కానీ ఈ ఏడాది పవన్ బర్త్ డే కానుకగా అనగా సెప్టెంబర్ 2కి రిరిలీజ్ చేసే ప్లానింగ్స్ లో ఉన్నట్టుగా తెలుస్తుంది. ప్రస్తుతం ప్రింట్ పనులు జరుగుతున్నాయని సమాచారం. మంచి క్వాలిటీతో, పర్ఫెక్ట్ ఆడియో క్వాలిటీతో ఈ సినిమాను రిలీజ్ తీసుకురానున్నారని టాక్.

## సుకుమార్ చేతుల మీదుగా దూరదర్శని మూవీ 'అపనా తనామనా' లిరికల్ వీడియో విడుదల

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం 'దూరదర్శని'. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహ మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెళుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప-2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు.సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్‌సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ " ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి' అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ" నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది.

# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది






మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు.అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.